మన రాష్ట్రం మన పత్రిక
# నమస్తే తెలంగాణ
NAMASTE TELANGANA

శుక్రవారం FRIDAY 4.10.2024 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 14+4 Pages: 14+4 | సంపుటి (Volume): 14 || సంచిక (Issue): 120 || వెల (Price) రూ.6.50 | PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline


## సీనియర్ జర్నలిస్ట్ చిలుక ప్రవీణ్‌పై దాడి

ప్రగతిభవన్‌కు కూతవేటు దూరంలో ఘటన

ప్రభుత్వానికి వ్యతిరేకంగా వార్తలు ప్రసారం చేయొద్దని దుండగుల అల్టిమేటం

దవాఖానలో ప్రవీణ్‌ను పరామర్శించిన మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి › 10

## అజర్‌కు ఈడీ నోటీసులు

హెచ్‌సీఏ అక్రమాలపై విచారణ

పోలీస్ కేసులు, ఏసీబీ ఎఫ్ఐఆర్‌ల ఆధారంగా ఈసీఆర్ › 12

## రైల్వే ఉద్యోగులకు 78 రోజుల బోనస్

5 భాషలకు ప్రాచీన హోదా

కేంద్ర క్యాబినెట్ నిర్ణయం

63,246 కోట్లతో చెన్నై మెట్రో ఫేజ్-2కు ఆమోదం › II

## జేఎల్, గ్రూప్4 ఫలితాలు ఇవ్వండి

టీజీపీఎస్సీ, గాంధీభవన్ ముట్టడి

దసరాలోపే భర్తీ చేయాలని అభ్యర్థుల డిమాండ్ › 8


NECC NATIONAL EGG CO-ORDINATION COMMITTEE | Vencobb CHICKEN | Suggested Today's Eggs & Broiler Chicken Hyderabad Zone Rates

| 12 Eggs Retail Rate | Ex Farm Live Bird kg | Dressed with Skin kg |
|---|---|---|
| ₹ 72 | 112 | 194 |
| | Retail Live Bird kg | Skin Less kg |
| | 134 | 221 |

Conditions Apply
Issued in the interest of consumers


సినీ తారల, రాజకీయ ప్రముఖుల వ్యక్తిత్వంపై బురద చల్లుతూ రాష్ట్ర మంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలు జాతీయస్థాయిలో దుమారం రేపుతున్నాయి. ఆమె వ్యాఖ్యలను సినీ, రాజకీయరంగ ప్రముఖులు, ముక్తకంఠంతో ఖండిస్తున్నారు. కొండా సురేఖ పేరును నేరుగా ప్రస్తావిస్తూ ఆమె వ్యాఖ్యలపై తెలుగు చిత్రసీమ ఘాటుగా స్పందించింది. సినీతారల వ్యక్తిగత జీవితంపై చెత్త మాటలు మాట్లాడొద్దంటూ స్పష్టంచేసింది. అభిమాన సంఘాలు సైతం కొండా వ్యాఖ్యలపై మండిపడ్డాయి. పలుచోట్ల మంత్రి దిష్టిబొమ్మలను దహనం చేశాయి. మరోవైపు తన పరువు ప్రతిష్ఠలకు భంగం కలిగిందని పేర్కొంటూ టాలీవుడ్ నటుడు నాగార్జున సురేఖపై పరువు నష్టం దావా వేశారు. ఈ మేరకు నాంపల్లి కోర్టులో ఆయన ఫిర్యాదు చేశారు.

# సురేఖపై టాలీవుడ్ ఆగ్రహం



### మంత్రిపై నాగార్జున పరువునష్టం దావా

- నాంపల్లి ప్రజాప్రతినిధుల కోర్టులో ఫిర్యాదు
- సెక్షన్ 356 కింద చర్యలు తీసుకోవాలని వినతి
- పలుచోట్ల కొండా సురేఖ దిష్టిబొమ్మల దహనం
- నీచస్థాయికి దిగజారడం సిగ్గుచేటు: చిరంజీవి › 7
- నిరాధారమైన ఆరోపణలు చేయొద్దు: రాజమౌళి
- ఖండించిన మహేశ్, ఎన్టీఆర్, వెంకటేశ్ తదితరులు
- సురేఖపై బీఆర్ఎస్ కార్పొరేటర్ల పోలీస్ కంప్లయింట్
- జాతీయ మహిళా కమిషన్‌కు తుల ఉమ ఫిర్యాదు

## ...అయినా మంత్రి మారలేదు

- మరోసారి మంత్రి సురేఖ అనుచిత వ్యాఖ్యలు
- తప్పయిందంటూ ఉదయం మాటలు వెనక్కి
- అంతలోనే చైతన్య, సమంతపై మళ్లీ అవే వ్యాఖ్యలు
- 'కోపం వచ్చింది.. మాట్లాడిన' అంటూ సమర్థింపు



హైదరాబాద్, అక్టోబర్ 3(నమస్తే తెలంగాణ): 'నవ్వి పోదురుగాక నాకేటి సిగ్గు' అన్నట్టుగా తయారైంది మంత్రి కొండా సురేఖ తీరు. బుధవారం సినీ నటుడు నాగార్జున కుటుంబంపై ఆమె చేసిన వ్యాఖ్యలతో దుమారం రేగిన విషయం తెలిసిందే. అవి సద్దుమణగక ముందే మళ్లీ అలాంటి వ్యాఖ్యలే చేశారు. తన వ్యాఖ్యలపై ఇంటాబయట విమర్శలు రావడంతో దిగొచ్చిన › 7వ పేజీలో



## మీ రాజకీయ మైలేజీ కోసం నా పేరును వాడొద్దు

బాధ్యతాయుతమైన స్థానంలో ఉన్న ఓ మహిళ మరో మహిళపై వ్యాఖ్యలు చేయడం ఎంతగానో బాధించింది. మేమంతా మౌనంగా ఉండటాన్ని బలహీనతగా భావిస్తున్నారు. నాకు ఎలాంటి రాజకీయ సంబంధాలు లేవు. మీ రాజకీయ మైలేజీ కోసం నా పేరును ఉపయోగించవద్దు. కళాకారులను రాజకీయ వికృత క్రీడలో భాగం చేయొద్దు. సంచలనాల కోసం వారిపై కల్పిత కథనాలను సృష్టించవద్దు. - రకుల్‌ప్రీత్ సింగ్





